## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

- కప్పపహాడ్ గ్రామ సర్పంచ్ గీత రాములయ్య
- కప్పపహాడ్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) :** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బింగి గీత రాములయ్య అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గీత రాములయ్య నేతృత్వంలో కామినేని హాస్పిటల్ వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 100 మందికి పైగా ఉచితంగా షుగర్, బిపి, థైరాయిడ్, తదితర టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ గీత రాములయ్య మాట్లాడుతూ... పేదప్రజల దృష్ట్యా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుపేదలకు ఈ వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పేదల ఆరోగ్య, సంక్షేమమే తమ లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లపు రమేష్, నియోజకవర్గ బీఆర్ఎస్వి విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షులు జలంధర్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, వైస్ చైర్మన్ సత్తయ్య, మాజీ డైరెక్టర్ వీరయ్య, ఆశీర్వాదం, సుధాకర్ గౌడ్, హాస్పిటల్ మేనేజర్ శ్రీధర్, వైద్యులు, సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ అంబేద్కర్ భవనమే నిర్మిస్తాం

- గత సర్పంచ్ హయంలోనే ఒప్పందం జరిగింది



**మహేశ్వరం ఫిబ్రవరి 25, (నగరనిజం):** అంబేద్కర్ విగ్రహం వెనకాల ఉన్న స్థలంలో అంబేద్కర్ భవనమే నిర్మిస్తామని వేరేది నిర్మించే ప్రసక్తే లేదని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తేల్చి చెప్పారు. బుధవారం మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వెనకాల ఉన్న స్థలం అంబేద్కర్ భవనమే నిర్మిస్తామని పంచాయతీ కార్యదర్శికి వినపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సర్పంచ్ హాయంలోనే ఆ స్థలాన్ని అంబేద్కర్ భవనానికి కేటాయించాలని కోరితే అప్పుడు ఒప్పుకున్నాడని తెలిపారు. అంబేద్కర్ వ్యతిరేకులు చెప్పినట్టు చేస్తే సహించే ప్రసక్తే లేదని వారు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో నడ్డి నర్సింహ్మా, ఎర్ర రాజు,పొట్టగళ్ల దేవేందర్,పొట్టగళ్ల అశోక్, నడ్డి నరేష్, పొట్టగళ్ల శేఖర్, గాదేకడి మహేష్, జుట్టు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# పసిబిడ్డను హత్య చేసిన దురహంకారులను శిక్షించాల్సిందే

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల కిషన్
- తుర్కయాంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) నిరసన




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో పసిబిడ్డ హత్యకు కారకులైన దురహంకారులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల కిషన్ డిమాండ్ చేశారు. బుధవారం తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు నెలల పసిబిడ్డను పొట్టన పెట్టుకున్న దుర్మార్గులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఏ మాత్రం కనికరం లేకుండా క్రూరంగా హత్య చేశాడని చెప్పారు. ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు ఈ ఘటనలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పసిబిడ్డ హత్య రాష్ట్రంలో హల్ చల్ సృష్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి పసిబిడ్డను హత్య చేసిన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని కోరారు. పసిబిడ్డ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంతవరకు సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ప్రకాష్ కారత్, మండల సత్యనారాయణ, భాస్కర్, జ్యోతిబాసు, ఆటో యూనియన్ నాయకులు వెంకటయ్య, భిక్కయ్య, డేవిడ్, బుచ్చయ్య, స్వామి, రాఘవేంద్ర, సంజీవ, యాదమ్మ, లలిత, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన సింధు ఆదర్శ్ రెడ్డి



- ప్రజా సమస్యలపై వినతిపత్రం -పలు అంశాలపై చర్చ

**నగర నిజం ఫిబ్రవరి 25** సంగారెడ్డి జిల్లా భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను మర్యాదపూర్వకంగా కలసి పలు ప్రజా సమస్యలపై వినతిపత్రంసమర్పించారు. బొంబాయి కాలనీ రైతు బజార్ టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్‌లో సింగిల్ బిడ్ వచ్చిన షాపుల కేటాయింపుపై ప్రధానంగా చర్చించారు. టెండర్ ప్రక్రియలో సింగిల్ బిడ్ షాపులు కేటాయించబడవని ముందుగా స్పష్టంగా తెలియజేయకపోవడంతో ముఖ్యంగా మహిళలు నిరాశకు గురయ్యారని తెలిపారు. అందువల్ల సింగిల్ బిడ్ షాపులను దరఖాస్తుదారులకు కేటా యించాలని కోరారు. టెండర్‌లో పొందుపరచని 22 షాపులకు తక్కువ ధర నిర్ణయించి వాటిని మహిళా స్వయం సహాయక సంఘాలు మరియు ఆర్థికంగా బలహీన మహిళలకు కేటాయించాలని సూచించారు. అలాగే స్టాండింగ్ కమిటీ ఆమోదించిన మిగతా 33 షాపులకు త్వరితగతిన టెండర్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. బొంబాయి కాలనీ కమ్యూనిటీ హాల్‌కు సమీపంలోని కాలనీల ప్రజలకు అనుకూలంగా ఉండేలా అద్దె ధర నిర్ణయించాలని సూచించారు. ఇటీవల ఆమోదం పొందిన ఎంఎంటీఎస్ నుంచి అన్నమయ్య ఎన్‌క్లేవ్ వరకు బీటీ రోడ్డు పనులను వేగవంతం చేయాలని కోరారు. ఇక అమీన్‌పూర్ సర్కిల్ కార్యాలయాన్ని రామచంద్రాపురం సర్కిల్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయానికి మార్పిడి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మార్పు ద్వారా ప్రజలకు సేవలు ఒకే ప్రదేశంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్యతో కలిసి కమిషనర్‌కు ప్రత్యేక వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సృజన హామీ ఇచ్చారు.

## 2026- 27 బడ్జెట్ లో నిధుల కేటాయింపులు పెంచాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట వికలాంగుల ధర్నా
- వికలాంగుల పెన్షన్ రూ.6 వేలు
- ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 34ను అమలు చేయాలి




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) :** వికలాంగులకు పెన్షన్ పెన్షన్ పెంపు కోసం 2026-27 బడ్జెట్ లో నిధుల కేటాయింపులు పెంచాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ అన్నారు. బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికలాంగుల పెన్షన్ రూ.6 వేలు పెంచాలన్నారు. వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు కోసం 2026 - 27 బడ్జెట్ లో నిధుల కేటాయింపులు పెంచాలని కోరారు. నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా మార్చుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 34ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు యాదయ్య, రవీందర్, మహేష్, దశరథ, జంగమ్మ, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, సుగుణ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి చావుకు కారణమైన నిందితులను అరెస్టు చేయాలి

- పెత్తందాలకు కొమ్ము కాస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామేల్
- ఇబ్రహీంపట్నంలో సాగర్ రహదారిపై సీపీఐ(ఎం) నిరసన




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) :** చిన్నారి మృతికి కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామెల్ డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై సీపీఐ(ఎం) నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేల్ మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో పసి బిడ్డను అత్యంత క్రూరంగా కాలితో తన్ని హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలని అన్నారు. పసిబిడ్డను హత్య చేసిన వారిపై అత్యాచార నిరోధక చట్టంతో పాటు అత్య నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే వారిని రిమైండ్ చేయాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం వల్లే కుమ్మరి మల్లన్న జాతరలో పసిపాప ప్రాణాలు కోల్పోయిందని ఆరోపించారు. ఈ ఘటన జరిగిన ఐదు రోజులు అవుతున్న బాధితులకు న్యాయం చేయడంలో పోలీసులు, అధికారులు జాప్యం చేయడంపై మండిపడ్డారు. కనుక నిర్లక్ష్యం వ్యవహరించిన ఎస్సై, సీఐలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నారి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంతవరకు సీపీఐ (ఎం) పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సీహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు గోరెంకల నర్సింహా, డి.కిషన్, పి.జగన్ మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్, నాయకులు ఎ.వెంకటేష్, ముసిలయ్య, సీహెచ్.శంకర్, పురుషోత్తం, నర్సింహా, స్వప్న, యాదగిరి, సత్తయ్య, పాల్గొన్నారు.

# ఆపరేటర్ల ఆవేదన

- గ్రీన్ ఛానల్ వాగ్దానం అమలు కాలేదని ఆరోపణ
- జీవో లేదని సాకులు కమిషనర్‌పై మండిపాటు
- పుస్తెలు, బంగారం అమ్ముకుంటూ దుర్భర జీవితం
- తక్షణ వేతనాల కోసం మంత్రి, సీఎం జోక్యం కోరిన ఆపరేటర్లు
- అక్టోబర్ 2025 నుండి ఇప్పటివరకు జీతాలు అందని ఆపరేటర్లు.




**మెదక్ బ్యూరో :నగర నిజం :** రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఆపరేటర్లు అక్టోబర్ 2025 నుండి ఇప్పటివరకు జీతాలు అందలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని వారు ఆరోపిస్తున్నారు. జీవో విడుదల కాలేదని సాకులు చెబుతూ Panchayati Raj Department అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆపరేటర్లు విమర్శించారు. ముఖ్యంగా Panchayati Raj Commissionerate స్పందన లేకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. జీతాలు రాకపోవడంతో కొందరు ఆపరేటర్లు పుస్తెలు, బంగారం అమ్ముకుంటూ కుటుంబాలను పోషించాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయకపోతే పరిస్థితి మరింత విషమిస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి తక్షణమే చొరవ తీసుకొని బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగాల్సి వస్తుందని ఆపరేటర్లు మీడియా ద్వారా వెల్లడించారు.

# పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు చెల్లించండి





- గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ హెచ్చరిక
- జిల్లా కలెక్టరేట్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

**రంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) :** పంచాయతీ సిబ్బందికి మూడు నెలల బకాయి వేతనాలు వారం రోజుల్లో చెల్లించకుంటే నిరవదిక సమ్మెకు దిగుతామని గ్రామపంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గ్యార పాండు హెచ్చరించారు. బుధవారం గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయితీ సిబ్బందిని కూడా 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని అన్నారు. జీఓ నెంబర్ 51 ని సవరించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలన్నారు. అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి అందరికి వేతనాలు చెల్లించాలని కోరారు. పంచాయతీల అవసరాల ప్రాతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ.20 వేలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలని కోరారు. మరోవైపు కొత్తగా వచ్చిన సర్పంచులు ఆన్లైన్లో పేర్లు లేని కార్మికులను తొలగిస్తామని చెప్పి బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. కార్మికులపై ఈలాంటి బెదిరింపులకు పాల్పడకుండా చర్యలు తీసుకొని కార్మికుల పేర్లను ఆన్లైన్లో ఎక్కించాలని కోరారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు అందక అనేక ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. వీరికి వెంటనే వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమ్మెకు కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, శ్రీనివాస్, పెంటయ్య గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి దేవదాసు, రాష్ట్ర నాయకులు జ్యోతి, జగన్, శేఖర్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇటిక్యాలలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు...



**రాయికల్ ఫిబ్రవరి 25 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించుటకు ధర్మకర్తలు శ్రీ చెన్నమనేని విష్ణువర్ధన్, వంశీవర్ధన్ సారధ్యంలో ఏర్పాట్లు పూర్తయినట్లు అర్చకులు మరింగంటి రామకృష్ణాచార్యులు తెలిపారు.. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ 26 వ తేదీ నుండి మార్చి 05 వ తేది వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆయన అన్నారు..28 వ తేదీ శనివారం రోజున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, మహా అన్నదానం, మార్చి 4 బుధవారం రోజున స్వామివారి రథోత్సవం, జాతర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు తెలిపారు.

## బిహెచ్ఎల్‌లో ఘనంగా తోట వెంకటస్వామి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**నగర నిజం ఫిబ్రవరి 25** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం: బిహెచ్ఎల్ హెచ్ఆర్‌డీసీ లో అదనపు ఇంజనీర్‌గా దీర్ఘకాలం పాటు సేవలందించిన తోట వెంకటస్వామి పదవీవిరమణ సందర్భంగా హెచ్ఆర్‌డీసీ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, సహచరులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వెంకటస్వామి-పద్మావతి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగ జీవితాన్ని అంకితభావంతో పూర్తి చేసి కొత్త జీవన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న వెంకటస్వామి సేవలను స్మరించుకున్నారు. భెల్ సంస్థ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం దంపతులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చెన్నం మధు-శ్రీవాణి, తోట కార్తీక్-అలేఖ్య కుటుంబ సభ్యులతో కలిసి అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మనవళ్లు మనవరాళ్లు పాల్గొని ఆనందాన్ని మరింత రెట్టింపు చేశారు.

## పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) :** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని, అందరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండలానికి చెందిన 46 మంది లబ్దిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ విలువైన చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదలందరికి సంక్షేమ ఫలితాలు అందుతున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమంలో అభివృద్ధి పనులలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముందువరుసలో ఉందని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, నూకం బాలరాజు, బుడిగల పరమేష్, దాసరమోని అశోక్, రావుల నాగరాజు, కంబాలపల్లి బుగ్గరాములు, మారగోని జగన్ గౌడ్, కాట్రోత్ మధు, నవీన్, హరియా, పున్నం సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని లయన్స్ క్లబ్ ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నాగోల్ బ్రాంచ్ మేనేజర్ మహేష్ తూర్పుటీ అన్నారు. ఇబ్రహీంపట్నం బొంగులూర్ లో లో నిర్వహించిన ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ వార్షిక సమావేశంలో 200 మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని వారు పేర్కొన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని.. మొక్కలు పెంచడం ద్వారా భవిష్యత్ తరాల వారికి ఎంతో ఉపయోగపడతాయని గుర్తు చేశారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్ అసంపూర్తి పనులకు గత ప్రభుత్వ అసమర్థతే కారణం

- ఎంపీ రఘునందన్ రావు
- కొల్లూరు ఎగ్జిట్-2 వద్ద సర్వీస్ రోడ్డు పనుల పరిశీలన
- డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడి



**నగర నిజం ఫిబ్రవరి 25** పటాన్ చేరు కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు పనులను అసంపూర్తిగా వదిలేయడం గత పదేళ్ల ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని కొల్లూరు ఎగ్జిట్ నంబర్ 2 వద్ద నిలిచిపోయిన సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మహానగరానికి మణిహారంగా భావించే ఓఆర్ఆర్‌లో ఎగ్జిట్-2 వద్ద నెలకొన్న సమస్యల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. అప్రోచ్ రోడ్డుకు కనెక్టివిటీ లేకపోవడం, రైల్వే లైన్ సమస్యల కారణంగా ఇక్కడ సర్వీస్ రోడ్డు పనులు దశాబ్ద కాలంగా అసంపూర్తిగానే ఉన్నాయని గుర్తు చేశారు."పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ప్రజా సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పట్లో ఈ సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు," అని రఘునందన్ రావు విమర్శించారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత ప్రత్యేక చొరవ తీసుకుని, అన్ని శాఖలను సమన్వయం చేసి, అవసరమైన నిధులు మంజూరు చేయించినట్లు ఆయన వివరించారు. డిసెంబర్ నాటికి పూర్తి ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులకు పలు సూచనలు చేశారు. డిసెంబర్ నెలాఖరు కల్లా అన్ని పనులను పూర్తి చేసి, ఎగ్జిట్-2 సర్వీస్ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం కేసు నమోదు



**నగర నిజం న్యూస్ , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జవహర్ నగర్, తేదీ: 25 ఫిబ్రవరి** జవహర్ నగర్ బీజేఆర్ నగర్ ప్రాంతానికి చెందిన ఒక యువతి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బీజేఆర్ నగర్ నివాసి అడ్డాల నాగరాజు, లేట్ లక్ష్మయ్య కుమారుడు, వయస్సు 46 సంవత్సరాలు, వృత్తి మేస్త్రీ, తన పెద్ద కుమార్తె అడ్డాల శ్రీవల్లి 24 ఫిబ్రవరి 2026 ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె సమీపంలోని కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. కుటుంబ సభ్యులు తెలిసిన ప్రాంతాలలో వెతికినప్పటికీ, స్నేహితులు బంధువులను సంప్రదించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదని తెలిపారు. తన కుమార్తెతో తరచుగా ఫోన్ ద్వారా సంప్రదింపులు కొనసాగించే హుస్సేన్ బాషా అనే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేశారు. అతని ఫోన్ నంబర్లు కూడా పోలీసులకు అందజేశారు .అదృశ్యమైన అడ్డాల శ్రీవల్లి వయస్సు 19 సంవత్సరాలు. ఎత్తు సుమారు 5 అడుగులు, గోధుమ వర్ణం, తెలుగు భాష మాట్లాడగలదు. ఆమె గల్లంతైన విషయంపై సమాచారం ఉన్నవారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని అధికారులు కోరారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాలలో విచారణ కొనసాగిస్తున్నారు.

## ఇన్నోవేషన్ ద్వారానే నూతన ఆవిష్కరణలు సాధ్యం





- సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) :** ఇన్నోవేషన్ ద్వారానే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని సిద్ధార్థా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు పేర్కొన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రం సమీపంలోని వినోబా నగర్ లో గల సిద్ధార్థా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఇన్స్టిట్యూషనల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) ఆధ్వర్యంలో పరిశోధన మరియు అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు . కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి చైర్మన్, కార్యదర్శి, ప్రిన్సిపాల్, డైరెక్టర్, ఐఐసీ కోఆర్డినేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు మాట్లాడుతూ... విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకుని పరిశోధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఇన్నోవేషన్ రంగంలో పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలు కొత్త విషయాలను కనుగొనడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఐఐసీ కోఆర్డినేటర్ డాక్టర్ కండే శ్రీనివాస్ మాట్లాడుతూ.. పరిశోధన మరియు అభివృద్ధి అనేది సంస్థ యొక్క హృదయం అని అభివర్ణించారు. ఇది విద్యార్థుల పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, ఆవిష్కరణలకు దారితీసే వేదికగా నిలుస్తోందని చెప్పారు. అనంతరం బోధకులు డాక్టర్ పిఏ అబ్దుల్ సలీం, ఏ.మనోజ్ కుమార్ కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలు, ప్రాజెక్టులు, పేటెంట్లు, భవిష్యత్ ప్రణాళికలను విద్యార్థులు, సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనపై అవగాహన పెరగడంతో పాటు, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం లభించింది. కార్యక్రమం చివరలో నిర్వాహకులు పాల్గొన్న అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**నగర నిజం ఫిబ్రవరి 25** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని నూతన కాలనీల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం నిధులు మంజూరు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని నందన్ ప్యారడైజ్ కాలనీలో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వెళ్లిన మహిళా అదృశ్యం

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పహాడిషరీఫ్ పోలీసులు



**మహేశ్వరం ఫిబ్రవరి 25, (నగరనిజం)** :ఆసుపత్రికి వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మహేశ్వరం మండలం మంఖాల్ గ్రామానికి చెందిన బైండ్లొల్ల ఎల్లమ్మ (58) తన కూతురు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో చూడటానికి వెళ్లిన ఎల్లమ్మ తిరిగి ఆస్పత్రి నుండి అల్లుడితో కలిసి తుక్కుగూడ చేరుకున్నారు. అక్కడి నుండి అల్లుడు ఎల్లమ్మను ఇంటికి వెళ్ళమని చెప్పి తను వెళ్లిపోయాడు. భార్య ఇంటికి చేరుకోకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల ఇళ్లలో వెతికిన సమాచారం లేకపోవడంతో ఎల్లమ్మ భర్త బైండ్లొల్ల నర్సింహ్మా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు.

## డి.సంజీవయ్య కాలనీలో అంబేద్కర్ వెల్ఫర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు



**హైదరాబాద్,25 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి):** డి.సంజీవయ్య కాలనీలోని డా. బి.ఆర్. అంబేద్కర్ వెల్ఫర్ అసోసియేషన్ పాత కమిటీని రద్దు చేస్తూ, కొత్త కమిటీని ఎన్నిక చేసినట్లు కలమూరి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం జరిగిన సమావేశంలో సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా కాలనీలో సామాజిక సేవా కార్యక్రమాలను మరింత చురుకుగా నిర్వహించాలని నిర్ణయించారు.కొత్త కమిటీలో కలమూరి శ్రీనివాస్ రావు, సత్యనారాయణ, మధుసూదన రావు, మధు మోహన్, కుమార్, యాదగిరి, మహేందర్, మల్లేష్ సభ్యులుగా ఎన్నికయ్యారు. మార్చి 1న పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు శ్రీనివాస్ రావు వెల్లడించారు.స్థానిక యువతకు ఉపాధి, విద్యా అవకాశాలపై దృష్టి సారిస్తూ అంబేద్కర్ స్ఫూర్తితో సమాజ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ప్రజల పార్టీ

- భూదాన్ భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



**ఖమ్మం: ( నగర నిజం బ్యూరో )ఫిబ్రవరి 25,**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెలుగుమట్ల భూదాన్ భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం పై తీవ్ర స్థాయిలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మండిపడ్డారు..అక్కడ నిజంగా పేదలు ఉంటే ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందని ఆయన అన్నారు..తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో ఎక్కడైనా భూమి కబ్జా చేశారా అని బి ఆర్ ఎస్ నాయకుల ను ప్రశ్నించారు.. ఇప్పుడు భూదాన్ భూములను ప్రభుత్వ పరంగా వినియోగిస్తుంది తప్ప ఏ ప్రయివేటు కంపెనీలకో ఒప్ప చెప్పడానికి కాదన్నారు..గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో భూదాన్ భూముల ఆక్రమణ దారులను కాళీ చేయించడానికి ప్రయత్నం జరిగిందని..కోర్టు రెవెన్యూ అధికారులకు కాళీ చేయించే హక్కు లేదని తీర్పు ఇచ్చిందని ఆయన చెప్పారు.ఇప్పుడు సీసీఎల్ఏ వారు కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఖాళీ చేయించారని ఆయన తెలిపారు..గతంలో అక్కడ నిర్మాణం చేసుకున్న ఓ పది మంది కోర్ట్ కు వెళ్ళినప్పుడు వారికి స్టే ఇచ్చిందని మిగతా వారికి ఇవ్వలేదని ఆయన అన్నారు.. కొంతమంది వ్యక్తులు దళారీలుగా మారి డబ్బులు తీసుకుని గుడిసెలు వేయించారని ఆయన మండిపడ్డారు..కోర్టు స్టే ఇచ్చిన 10 ఇళ్లను వదిలేసి మిగతా అక్రమనదారులను కాళీ చేయించడం జరిగిందని ఆయన చెప్పారు..భూదాన్ భూమి పంచాయతీ ఇప్పటిది కాదని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నుంచి ఉందన్నారు.గత ప్రభుత్వం లో ఉన్న మంత్రి కూడా కాళీ చేయించే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు.. బి ఆర్ ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు..మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద బి ఆర్ ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని పట్టించుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు..గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో జరిగిన ప్రక్రియనే ఇప్పుడు జరుగుతుందన్నారు..ఖమ్మం నియోజకవర్గనికి సంబంధించిన వారు అక్కడ 40 మంది కూడా లేరన్నారు..నిజమైన పేదలను గుర్తించి వారికి తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు..భూదాన్ భూములకు వ్యవహారానికి సంబంధించి కేటీఆర్ వస్తున్నారని టిఆర్ఎస్ నాయకులు చెప్తున్నారని వారి మాటలు విని కేటీఆర్ వస్తే అబాసుపాలు అవుతారని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పూనకోల్లు నీరజ,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చలకాయల వీరభద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బాలగంగాధర్ తిలక్,తదితరులు పాల్గొన్నారు..

## నీలం మధువి 'చౌకబారు' రాజకీయాలు:కరికె సత్యనారాయణ ధ్వజం

- పదవి దక్కలేదనే అక్కసుతోనే దిష్టిబొమ్మల దహనం
- బీసీ బిడ్డ ఎదుగుతుంటే అడ్డుపడటం సరికాదు



**నగర నిజం ఫిబ్రవరి 25** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండలం ఇస్నాపూర్ తన కుటుంబానికి ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి దక్కలేదనే అక్కసుతోనే నీలం మధు చౌకబారు రాజకీయాలకు దిగుతున్నారని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు కరికె సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇస్నాపూర్ రాజకీయ పరిణామాలపై మండిపడ్డారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేయడం వెనుక పూర్తిగా రాజకీయ స్వార్థం దాగి ఉందని ఆయన ధ్వజమెత్తారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులతో పాటు స్థానిక సంస్థల పదవులు కూడా తన కుటుంబానికే దక్కాలనే నీచ రాజకీయాలకు నీలం మధు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నీలం మధు ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేసిన సమయంలో ఒక బీసీ బిడ్డ అని భావించి అనేక బీసీ సంఘాలు అండగా నిలిచాయి. కానీ, ఇప్పుడు అదే బీసీ వర్గానికి చెందిన మోటే సుమలత మున్సిపల్ చైర్మన్‌గా ఎదుగుతున్న తరుణంలో ఆమెకు మద్దతు ఇవ్వాల్సింది పోయి అడ్డంకులు సృష్టించడం శోచనీయం" అని కరికె సత్యనారాయణ అన్నారు. నీలం మధు ఇంకా యువ నాయకుడని, మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్న ఆయన.. ఇలాంటి చిన్న తరహా రాజకీయాలు మానుకుని ప్రజల మద్దతు పొందే దిశగా సాగాలని సూచించారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఇలాంటి చర్యలకు పాల్పడితే ప్రజలే రాజకీయంగా సమాధి కడతారని ఆయన హెచ్చరించారు. బీసీ బిడ్డ మోటే సుమలతకు మద్దతు తెలిపి ఉంటే ప్రజలు హర్షించేవారని, కానీ ఇలాంటి చర్యలతో నీలం మధు తన స్థాయిని తానే తగ్గించుకుంటున్నారని విమర్శించారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**నగర నిజం సంగారెడ్డి, ఫిబ్రవరి 25:** జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరీక్ష కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్, సెయింట్ ఆంథోని కాలేజ్, ఎస్.వి జూనియర్ కాలేజ్ పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, మెడికల్ ఎమర్జెన్సీ టీమ్‌లు, తాగునీరు మరియు ఇతర కనీస వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, కేంద్రాల పరిసరాల్లో ఎవ్వరూ గుంపులుగా తిరగడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నందున, పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ సెంటర్లు మరియు అనవసర దుకాణాలు తెరిచి ఉంచరాదని ఆదేశించారు.అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు పోలీసు శాఖ పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని ఎస్పీ తెలిపారు.

## "ప్రభుత్వం" వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపులో నిర్లక్ష్యం చేస్తుందీ

- ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు ప్రభుత్వం ఇవ్వాలి
- జర్నలిస్టులను అవమానించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందీ
- అక్రిడిటేషన్ ఇచ్చేవరకు ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం
- నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు తడక నర్సింహ్మా



**మహేశ్వరం, ఫిబ్రవరి 25, (నగరనిజం)** :జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మహేశ్వరం నియోజకవర్గ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు తడక నర్సింహ్మా పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ కలిగిన కొన్ని పత్రికలకు, ఛానళ్లకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు కలిగిన అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్కులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన అనేక పత్రికలకు ఇంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ విషయంలో వివక్ష చూపుతూ చిన్న, మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థంగా మారుతుందని, దీనివల్ల ఎంతోమంది జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ఆర్ఎన్ఐ, పీఆర్ఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందుకు జర్నలిస్టులకు అన్ని హక్కులు సాధించుకునే విధంగా మా ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామని అన్ని రకాలుగా జర్నలిస్టులకు న్యాయం చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు జర్నలిస్టు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పలు సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.

## ' ఆదిభట్ల ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డికి ఘన సత్కారం

- శాంతి,భద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా కృషి చేయాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) :** ఆదిభట్ల డివిజన్‌కు ఇటీవల నియమితులై బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ భీంరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామ భీంరెడ్డి మాట్లాడుతూ... ఆదిభట్ల డివిజన్ పరిధిలో శాంతి, భద్రతల పరిరక్షణకు ఏసీపీ ప్రదీప్ సమర్థంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యమని పేర్కొంటూ, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతను దారి తప్పించే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలపై ఉక్కుపాదం మోపాలని కోరారు. బస్తీలు, వీధులు, విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు చేపట్టి యువతలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేసి చోరీలు, గొడవలు వంటి నేరాలను అరికట్టాలని సూచించారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అభిలాషించారు. అనంతరం ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆదిభట్ల డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో నేరాలను నియంత్రించడమే లక్ష్యమని తెలిపారు. ఏసీపీని కలిసిన వారిలో నాయకులు పూజారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE